క్లుప్తంగా

## మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**రఘునాథపాలెం:** రఘునాథపాలెం నుంచి జింకలతండా వరకు ఉన్న డొంక రోడ్డును తారు రోడ్డుగా మార్చినందుకు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. అలాగే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పి.దుర్గాప్రసాద్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిన వెంకటనరసయ్య, రఘునాథపాలెం గ్రామ సొసైటీ అధ్యక్షుడు తాతా రఘురాం, మాజీ గ్రామ సర్పంచ్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు రెంటాల ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు తక్కెళ్లపాటి భద్రయ్య, గుడిపూడి రామారావు, అల్లిక సీతయ్య, పురం రాములు, సుందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్‌కు గాయాలు

**కామేపల్లి:** ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న ఓ డ్రైవర్ ప్రమాదవశాత్తు కిందపడి గాయమైన సంఘటన మండలంలోని కెప్టెన్‌బంజర గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నరసింహా అనే ట్రాక్టర్ డ్రైవర్ పొలంలో దుక్కి దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి పడ్డాడు. దీంతో గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం బాధితుడిని 108లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## భాస్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న మౌలానా

**ఖమ్మంరూరల్:** తాను నమ్మిన ఎర్రజెండా కోసం తుదిశ్వాస వరకు పోరాడిన దండి భాస్కర్ ఆశయ సాధనకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎండీ.మౌలానా అన్నారు. బుధవారం మండలంలోని ఏదులాపురంలో జరిగిన భాస్కర్ వర్ధంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతంలో సీపీఐ అభివృద్ధికి, పేదల సమస్యల కోసం భాస్కర్ చేసి సేవలు ఎనలేనివని, ఎన్ని అవాంతారాలు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఉన్న వ్యక్తి భాస్కర్ అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో సీపీఐ కార్యకర్తలు సమస్యలపై పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నాయకులు మిడకంటి చినవెంకటరెడ్డి, చెరుకుపల్లి భాస్కర్, ఓరుగంటి శేషగిరి, మేళ్లచెరువు వీరబాబు, గురవయ్య, ఉపేందర్, శ్రీను, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | ది ఫ్యామిలీ స్టార్ |
| వినోద | టిల్లు 2 |
| సాయిరాం | బడేమియా చోటే మియా |
| ఆదిత్య | గీతాంజలి మళ్లీ వచ్చింది |
| శ్రీనివాస | మంజుమ్మల్ బాయ్స్ |
| సుందర్ | లవ్ గురూ |

- ఖమ్మం గాంధీచౌక్

## ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

| కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో) | | ఆకుకూరల కట్టలు (రూ.ల్లో) | |
|---|---|---|---|
| టమాట | 24 | బచ్చలికూర | 5 |
| వంకాయ | 20 | | 20 |
| బెండకాయ | 20 | పాలకూర | 2 |
| పచ్చిమిర్చి | 40 | | 10 |
| కాకర | 46 | చుక్కకూర | 2 |
| బీర | 56 | | 10 |
| దొండ | 26 | తోటకూర | 2 |
| పొట్లకాయ | 40 | | 10 |
| చిక్కుడు | 76 | గోంగూర | 2 |
| గోరుచిక్కుడు | 30 | | 10 |
| క్యాబేజీ | 30 | మెంతికూర | 3 |
| క్యాలీఫ్లవర్ | 25 | | 20 |
| ఆలుగడ్డ | 36 | కొత్తిమీర | 1 |
| చామగడ్డ | 40 | | 30 |
| క్యారెట్ | 36 | పుదీన | 1 |
| క్యాప్సికం | 66 | | 20 |

-ఖమ్మం వ్యవసాయం



ఖమ్మంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

తిరుమలాయపాలెం: కొక్కిరేణిలో..

# కల్యాణం.. కమనీయం

- రమణీయంగా రాములోరి పెళ్లి
- కనులారా వీక్షించి తరించిన భక్త జనం
- శ్రీరామ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు



శ్రీరామ నవమి వేడుకలను భక్తులు బుధవారం కనుల పండువగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ సీతారాముల కల్యాణమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించి కల్యాణతంతును శాస్త్రోక్తంగా నిర్వహించి ఊరేగింపు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ అధికారులు షామియానాలు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయగా.. భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించి తన్మయత్వంలో మునిగిపోయారు. కల్యాణం జరుగుతున్నంతసేపు ఆలయ ప్రాంగణమంతా శ్రీరామ, జయరామ, జయజయ రామా అనే నామ స్మరణతో మారుమోగింది. అనంతరం భక్తులకు పానకం, ప్రసాదాలను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈనేపథ్యాన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంవన్‌టౌన్: గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి తుమ్మల



ఖమ్మంలో పూజలు చేస్తున్న ఎంపీలు రవిచంద్ర, నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు



ఖమ్మంగాంధీచౌక్: అంజనేయ స్వామి ఆలయంలో పాల్గొన్న దంపతులు



ఖమ్మంరూరల్: సాయిప్రభాత్‌నగర్‌లో.. తుంబూరు దయాకర్‌రెడ్డి పూజలు



కామేపల్లి: పండితాపురంలో సీతారాములస్వామి కల్యాణంలో పాల్గొన్న భక్తులు



ఖమ్మంగాంధీచౌక్: ముత్తారంలో.. ఖమ్మం శ్రీలక్ష్మి బాలాజీ సేవా సమితి బృందం



ఖమ్మంలో తలంబ్రాలు కలుపుతున్న మహిళలు



తిరుమలాయపాలెం: సోలీపురంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు



కూసుమంచిలో కల్యాణ మహోత్సవం



కూసుమంచి: గట్టుసింగారంలో తలంబ్రాలు, పట్టువస్త్రాలు తీసుకొస్తున్న భక్తులు



ఖమ్మంఅర్బన్: కల్యాణం నిర్వహిస్తున్న కార్పొరేటర్ వలరాజు దంపతులు



ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామివారి ఊరేగింపు



ఖమ్మంరూరల్: టీఎన్‌జీఓస్ కాలనీలో..



నేలకొండపల్లి: రామదాసు మందిరంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



వీవీ పాలెంలో..



రఘునాథపాలెం: చింతగుర్తిలో..



ఖమ్మఅర్బన్: తలంబ్రాలతో వస్తున్న భక్తులు



కూసుమంచి: జీళ్లచెరువులో స్వామివారి కల్యాణ క్రతువు



తిరుమలాయపాలెం: ఎదుళ్లచెరువులో ఊరేగింపు



నేలకొండపల్లి: మజ్జిగ అందిస్తున్న సొసైటీ బాధ్యులు



ఖమ్మంగాంధీచౌక్: కస్బాబజార్‌లో పానకం పంపిణీ

# బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

**నేలకొండపల్లి/ఖమ్మంమామిళ్లగూడెం:** బీజేపీతోనే దేశం అభివృద్ధి సాధ్యమని బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు సతీమణి తాండ్ర వినీల, పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. బుధవారం బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ నేలకొండపల్లి, ఖమ్మం నగరంలో విస్తృత ప్రచారం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈనేపథ్యాన నేలకొండపల్లిలో బుధవారం రాత్రి నిర్వహించిన మహిళ సదస్సులో వినీల మాట్లాడుతూ.. దేశం అంతా మోదీ వైపు చూస్తుందని, అభివృద్ధిని కోరుకునే వారు బీజేపీకి తిరిగి పట్టం కట్టాలని అన్నారు. ఖమ్మంలో బీజేపీ గెలుపు ఖాయమని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, హనుమంతరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, షర్ఫుద్దీన్, రాధాకృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఖమ్మంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రగాని మాధవ్ ఆధ్వర్యాన 57వ డివిజన్ రమణగుట్ట, వికలాంగుల కాలనీలు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్ ఆధ్వర్యాన 37వ డివిజన్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు భద్రం, శక్తి కేంద్ర ఇంచార్జి యుగంధర్‌నాయుడు ,కమర్లపుడి ఉపేందర్ ,విజయ్, నాగేశ్వరావు, మారుతి, శేష ఫణికుమార్ శర్మ, పసుమర్తి సంతోష్, ధర్మేందర్ ఆకుల మురళి తదితరులు పాల్గొన్నారు.



నేలకొండపల్లిలో మాట్లాడుతున్న తాండ్ర వినీల

# పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత

**ఖమ్మంఅర్బన్:** ఖమ్మం అర్బన్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న రెండు ఫోన్‌లను బుధవారం పోలీసులు రికవరీ చేసి బుధవారం బాధితులకు అందించినట్లు సీఐ భానుప్రకాష్ తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం వేర్వేరు చోట్ల సురేష్‌తో పాటు మరో వ్యక్తి తమ సెల్‌ఫోన్లను పొగొట్టుకొని పోలీసులను ఆశ్రయించారు. దీంతో ప్రత్యేక యాప్ ద్వారా ఫోన్లను గుర్తించి రికవరీ చేసి అందించినట్లు సీఐ తెలిపారు. ఈమేరకు బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



బాధితుడికి ఫోన్ అందిస్తున్న సీఐ భానుప్రకాష్

# తేదీలు మార్చండి సార్..!







**ఖమ్మం సహకారనగర్:** ఖమ్మం లోక్‌సభ(పార్లమెంట్) ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ వచ్చే నెల 13వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యాన ఎన్నికల కమిషన్ సైతం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ క్రమంలో ఈ నెల 18వ తేదీ(నేడు) నామినేషన్ల స్వీకరణకు నోటిఫికేషన్ సైతం విడుదల చేయనుండగా... ఇప్పటికే అధికార యంత్రాంగం ఓటు నమోదు, ఓటు వేసే విధానం అవగాహన కార్యక్రమాలు విరివిగా చేపట్టాయి. గత అసెంబ్లీ ఎన్నికల సమయాన పలు ప్రధాన ప్రాంతాల్లో నాటి పోలింగ్ తేదీని తెలిపేలా వాల్ రైటింగ్స్‌లో రాయగా... ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న అవే తేదీలు కన్పిస్తున్నాయి. నగరంలోని యూనివర్సిటీ పీజీ కళాశాల గోడలపై అసెంబ్లీ ఎన్నికల తేదీ వాల్ రైటింగ్స్ ఇదిగో ఇలా స్పష్టంగా కన్పిస్తుండగా.. నిత్యం ఉన్నతాధికారులు, పలు రకాల టీమ్‌లు ఈ ప్రాంతంలో నిత్యం సంచరిస్తున్నా వీటిని చూసినట్లుగా లేరు. ఇప్పటికైనా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ తేదీని రాస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని ఓటర్లు వ్యక్తం చేస్తున్నారు.

## పంచాయతీ కార్మికుడి మృతి

**కామేపల్లి:** మండలంలోని బర్లగూడెం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు బానోత్ కిషన్(55) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. కాగా, దహన సంస్కారాల నిమిత్తం పంచాయతీ నిధుల నుంచి కార్యదర్శి లావుడియా రాజేష్ మృతుడి కుటుంబీకులకు రూ.10 వేలు అందజేశారు.



నగదు అందజేస్తున్న కార్యదర్శి రాజేష్

అటెన్షన్ ప్లీజ్

## బావిని బాగుచేయరూ..







భూగర్భ జలాలు అడుగంటి.. తాగునీటి కోసం అల్లాడుతున్న ఈ పరిస్థితుల్లో ఓ పాడుబడ్డ బావి పలు కుటుంబాలను ఆదుకుంటుందంటే నమ్మండి. కానీ అధికారులు పట్టించుకోకపోవడంతో కొన్ని కుటుంబాలకే తాగునీటి అవసరాలు తీరుతున్నాయి. నగరంలోని పాకబండ బజార్ ప్రాంతంలో ఉన్న బావి పురాతనమైంది. దీని పరిసర ప్రాంతాల్లో ఎక్కడ బోరు వేసినా నీరు పడడం లేదు కానీ ఈ బావిలో మాత్రం నీరు ఉండడం విశేషం. దీంతో దాదాపు 30 కుటుంబాల వారు ఇదిగో ఇలా మోటార్లు ఏర్పాటు చేసుకుని నీటిని వాడుకుంటున్నారు. అయితే బావి శిథిలావస్థకు చేరి చుట్టూ కంప పెరగడంతో పాటు చెత్తాచెదారంతో నిండింది. అధికారులు పట్టించుకుని చెత్తను తొలగించి.. పూడిక తీయించినట్లయితే.. మరికొన్ని కుటుంబాలకు తాగు నీరు అందుబాటులోకి వస్తుంది.

- ఖమ్మంమయూరిసెంటర్